


# ఓ ప్రీ బండి

కె. వి. యస్. నరసింహారాజు

"ప్రేమ—పెళ్ళి రెండూ సమాంతర రేఖలు" అన్న అధిక సంఖ్యాకుల అనుభవంలాగా ఉన్నా యీ రైలు పట్టాలు.

ప్రేమించిన హృదయానికి — పెళ్ళాడిన జీవితానికి కాంప్రమైజ్ కుదరక అల్లాడిపోయే సగటు యువకుడి మనస్తత్వం లాగా ఉన్నా యీ పట్టాల మధ్య స్లీపర్స్.

"ప్రేమకోసం భరించాల్సిన బాధ్యత—పెళ్ళి" అన్న నగ్న సత్యాన్ని కప్పెట్టేసిన ఆధునిక తెలుగు నవలల్లాగా గుట్టలుగా పడి ఉన్నా యీ పట్టాల ప్రక్కన కంకరరాళ్ళు.

అడుగు తరగతి వాడి అజ్ఞానపు పునాదిపై— మధ్యతరగతి కుహనా మేధావి పరచిన రమ్యమైన రోడ్డు మీద — పురుడాగా కదిలే పై తరగతి వాడి రథం లాగా పరుగెత్తుతోంది మద్రాస్—న్యూఢిల్లీ, జి. టి. ఎక్స్‌ప్రెస్.

అందం, ఆనందం, అదృష్టం, అహంకారం వగైరాలన్నీ ఉన్న ఆధునిక యువతి జీవితంలాగా ఫాస్ట్‌గా పరిగెడుతోం దా ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్.

"ఎన్నిక అయ్యాక కూడా ప్రతివాడ్ని పట్టించుకోవడం మాటలా!?"— అన్న ఢిల్లీ వాళ్ళ అభీష్టాన్ని వ్యక్తం చేస్తున్నట్లు — చిన్న చితకా స్టేషన్లను గమనించకుండా పరిగెడుతోం దీ ఢిల్లీ రైలు.

భామల్ని తాకుతూ తిరిగే గుమాస్తాల్లాగా, మినిష్టర్ల వెనకే ఆనుకుని నుంచునే పర్సనల్ ఆఫీసర్ల లాగా, ఆ ఢిల్లీ బండితో బాటు ఒక రెండవ తరగతి స్లీపర్ కోచ్! ఆ కోచ్‌లో ఒక బెడ్‌పైన ఒక వెన్నెలపు తునక ... అప్పుడే తిరిగిన ఒక వెన్నెల పలక అలవోకగా, ఆలోచనల సుషుప్తిలో విహరిస్తోంది.

* * *

రెండవ తరగతి స్లీపర్ కోచ్ డోర్ దగ్గర నుంచుని ఉన్న రమకు చాలా థ్రిల్లింగ్‌గా, ఏదో వర్ణించలేని అనుభవాన్ని అందుకోబోతున్నట్లుగా ఉంది. ప్రియుడితో ప్రథమ సమాగమానికి ఆరాటపడుతున్న కన్నె హృదయం లాగా, భావోద్రేకంతో ఎదురుచూస్తోంది ఆమె మనసు. ఏదో తెలియని ఆవేశం. ఉద్వేగం కాని స్పందన! విప్పని పెదవుల అందం! అందులో అప్పుడే రేకులు విప్పుకుంటున్న బొండు మల్లెలాగా రెపరెపలాడా యామె కన్నులు. తన ఉమ! మిస్టర్ ఉమాశంకర్! తాను కోరినట్లుగా బ్లాక్ కలర్ పాంట్‌లో ఫ్లవర్స్ డిజైనున్న రోజా కలర్ షర్టు టక్ చేసి, తన కిష్టం లేకున్నా తాను ఇష్టపడే విధంగా పైగుండీ విడిచిపెట్టి, తనకోసమే ఆగబోతున్న రైలు పెట్టెలన్నింటినీ ఆత్రంగా వెదికేస్తున్నాడు. అతని ముఖంలోని ఆత్రత ఆమెకు చాలా థ్రిల్లింగ్‌గా ఉంది.

ఇంతలోనే అతను ఆమెను చూశాడు. బుజావుగా తన కళ్ళల్లో ఆ కాంతి విరజిమ్మిన విద్యుత్తేజంలా!

వెంటనే పెదవులకు పని కల్పించాడు— 'రమా!' అని. అదో కింపురుషుని గంధర్వగానం! మత్తకోకిల కుహూరవం!! పురుషుడి పిలుపుకు ప్రతిధ్వనించే ప్రకృతిలా అరిచింది తనూ —'హాయ్! ఉమా!' అని. అంటూనే— ఆత్రంగా చటాలున వదిలిం దా ఆగీ ఆగని రైలుని.

ఒక్కసారి స్తంభించి పోయింది చుట్టూ ఉన్న ప్రజా జీవితం. ఒక్క క్షణం అందరి గుండెలూ లయలు తప్పాయి.

కాని, మరుక్షణం చటుక్కున ఆమె నడుం చుట్టూ చేతులు వేసి ఆ ఏడు మల్లెల ఎత్తున్న రాకుమారిని అపురూపంగా దించుకున్నాడు మిస్టర్ ఉమాశంకర్.

"ఏమిటా విడిచిపాటు?" ఉడుక్కున్నారు సగం కాకిన సనాతన్నాలు సిగిరెట్ల వాళ్ళు.

"మన కలాంటి అదృష్టం ఎప్పుడో?!" లోన ల్లోపలే వాపోయారు ఇంకా ముట్టించని ఫిల్టర్ సిగరెట్ వాళ్ళు.

"మరీ బరితెగించి పోతున్నారీ కాలం కుర్ర వాళ్ళు" ఈర్ష్య పడ్డారు రిటైర్మెంటు వయసు పొడిగించబడ్డ వాళ్ళు.

"ఆ వయసలాంటిది! ... అసలు మేమయితే" ముక్కుపొడుం పీల్చడానికి ఆగిన తాతగార్ని 'చాల్లెండి. మీ గొప్పలు! ఇది కదులుతున్న రైలు. కదలని గోడ కాదు.' మనసులోనే విసుక్కున్నారు, పైట వెనగ్గా నవ్వుకుంటున్న బామ్మగారు.

మిస్ రమ అండ్ మిస్టర్ ఉమ జంటగా, గర్వంగా, గొప్పగా, గువ్వపిట్టల్లా నవ్వుకున్నారు. చుట్టూ ఉన్నవాళ్ళ ఈసు'ల పూమెకు.

"రమా! బాగున్నావా!"

"అది నువ్వు చెప్పాలి" కొంటెగా క్రీగంట చూస్తూ తన చెక్కిలి తానే నవ్వుకుంది రమ.

రమ రువ్విన నవ్వు పువ్వుల్ని ఏరి పూలదండజేసి, ఆమె కొప్పున పెడదామని లెక్కలేసే యోచనలో పడ్డాడు ఉమ. కాని, ఆ పువ్వుల్ని గాలి దేవు డెగరేసుకు పోయేటంతలో, ఆ ప్రయత్నం మాని—ప్రయాణపు గాలికి చెదిరిన ఆమె ముంగురుల్ని వెనక్కి

# స్క్రీన్ చదవండి

సుప్రసిద్ధ సినిమా వార పత్రిక

## 10 రోజులు ఉచిత ట్రయిల్

మహారాజా 4 బ్యాండ్ల (ఎసి/డిసి) ట్రాన్సిస్టర్‌ను మా యింటికి తెప్పుకోండి— భారతదేశంలో ఎక్కడైనా సరే!




వెలకు రూ. 10 ల మనిఆర్డరు పంపుదామా పై
మహారాజా
4 బ్యాండ్ల ట్రాన్సిస్టర్‌ను పొందండి!
2 సంవత్సరాలు గ్యారంటీ
వెల రూ. 280
వివరాలకు యింగ్లీషు లేక
హిందీలో మాత్రమే వ్రాయండి.

**MAHARAJA ELECTRONICS (2)**
17 M.R. Park, New Delhi-110018.

THE INSTITUTE OF ENGLISH STUDIES

ఆంగ్ల భాషాబోధక సంస్థ,
3, మొదటి మెయిన్‌రోడ్డు, లేక్ ఏరియా,
నుంగంబాకం, మదరాసు-600 034
(వళ్లువరుకోటము ప్రక్కన)

TO EDUCATE THE OFFSPRING IS THE CHIEF PATERNAL DUTY

16 ఏండ్ల వయస్సునకు పైబడినవారు

అధికపక్షము

ఐదు సంవత్సరములలో

ఆంగ్లములో

సంభాషించుటకును, పరిచయము చేసికొనుటకును

తపాలా ద్వారా

విశ్రాంతి సమయములో

ప్రారంభమునుండి కాని - లక్ష్యలక్షణ పరిశోధనపద్ధతిలో కాని

ఇంగ్లీషు

నేర్చుకోవచ్చును.




మేనక, చేతిబిడ్డ శకుంతలతో తన ముందు నిలిచినపుడు, కన్నబిడ్డను ప్రేమతో పెంచి విద్యాబుద్ధులు గఱపవలసిన బాధ్యత తనదని గుర్తించిన రాజర్షి విశ్వామిత్రుడు మున్ముందు తిరిగి సంతానమును పొందగోరలేదు.

ఉత్తమ విద్యావంతులను తీర్చి దిద్దుటవలననే జన్మ సాఫల్య మగును.

ప్రారంభించు క్రొత్త తరగతులగూర్చి నేరుగా వచ్చికాని, 25 పైసల తపాలాబిళ్లతో లేఖమూలముగా కాని పూర్తి వివరములను తెలిసికొనండి. వెంటనే చేరండి.

చేరుటకై దరఖాస్తు చేయుటకు ఆఖరు తేదీని, పూర్తి వివరములకును వెంటనే లేఖను వ్రాయండి.

C. SHANMUGASUNDARAM, Principal


...ర్థటంలో మునిగిపోయాడు. కాని, వెనక్కి నెట్టి వేయబడ్డ ఆ కురులు, శోభనపు గదికి ఇవతలనుంచి తొంగిచూసే ఆత్రపు ఆడ గుల్లాగా ఆమె చెవుల ప్రక్కగా వీళ్లను గమనించే యత్నంలో రెడీ అయి కూర్చున్నాయి. కురులు సవరించే సందట్లోని. అతని స్పర్శకు రమ మేను వింతగా పులకరించింది కన్నులు మత్తెక్కిన కలువల్లాగా అరమోడ్పు లయ్యాయి. అరమోడ్పు కన్నులతో అర విచ్చిన అరవిందలా ఉన్న రమ, మందారాల్లాంటి పెదాల్ని కదిలించి, "అలసటగా ఉంది బాబూ!" అని అందంగా ముద్దులుపోయింది.

"ప్చ్ చక్కనమ్మ అలసినాఅందమే! సొలసినా అందమే!" కొంటెగా నవ్వుతూ, చిలిపిగాచూస్తూ గుసులాడాడు ఉమ.

అదిగో, ఆ చిలిపి చూపే ఆమెను వివశురాల్ని చేసేది. ఆ కొంటె నవ్వూ, నోరు సాగుదుతూంటే నొసలు వెక్కిరించే ఆ తత్వమూ — ఆ మగతనాల టచీ ... అవే తన్ని పరవశింప జేసేది. ఆమె ఒంటిని జల్లుమనిపించేది. జల్లుమన్న ఒళ్ళును అతని గుండెల మీదకు చేర్చాన్న తాపత్రయాన్ని, కలవరపాటును కప్పిపుచ్చుకుంటూ — "విసుగ్గా ఉంది బాబూ" గునిసింది రమ. ఆ మాటకు గతుక్కుమన్నాడు ఉమ. ఇలాంటి తన మాటలకు ఉమలో ఒచ్చే సడన్ చేంజెస్ తనకు మహా థ్రిల్! కాని, అతని సరసన తనకు విసుగా! ఇట్స్ సింప్లి ఇంపాజిబుల్!

"పక్కకు పోదాం. ఇక్కడంతా జనం!" అంటూ అతను అందించిన చిటికెన వేలును మతారంగా పట్టుకుని సితారాలాగా నడిచిం దో ప్రక్కకు.

ముందు నడుస్తున్న ఉమ ప్రాణం ఉసూరు మంది. తన రాణి నడక టచీ, హొయలు, మన్ని తత్వం, సౌకుమార్యం వగైరాలు గమనించే వీలులే నందుకు.

ఒక ప్రక్కగా నుంచుని ప్రేమామృతాన్ని జుర్రు కుంటున్న ఆ జంటను డిస్టర్బ్ చెయ్యగలిగా డో డ్రింక్స్ కుర్రాడు.

రమ అందుకుంది — మగతనాల మాట— మాంగో!

ఉమ అందుకున్నాడు! — స్త్రీత్వాల సిరి— పైన్ ఆపిల్!

ఉమ, రమలు సిప్ చేస్తున్నారు మజా మజాగా! ఎంతసేపటికీ వారి సీసాల్లో ద్రవం ఒక పంతుకన్నా తరగటం లేదు ఎడ్వర్టయిజు మెంటు సినిమాల్లో లాగా!

మరి, ఏం తాగుతున్నట్లు ?!

ప్రేమ— ప్రేమ ... రమ ప్రేమ ... ఉమ ప్రేమ ... ఉమ రమల ప్రేమ ... అమర ప్రేమ.

"డియర్! జస్ట్ ఎ మినిట్!" ఉమ తన చేతిలోని బాటిల్ రమ కిచ్చాడు. పాకెట్ లోంచి. మనీ తీసి దగ్గరంగా పోతున్న పూల కుర్రాడ్ని పిలిచి ఒక మల్లెల చెండు కొన్నాడు. ఆ చెండును దోసిట్లో పెట్టి ఆ గుబాళింపుల్ని గుండెల నిండుగా పీల్చి, మిషతో పెదాలకు తాకించుకుని, కొంటెగాచూస్తూ చిలిపిగా నవ్వుతూ — ఆ దోసిటను రమ ముఖానికి దగ్గరగా జరిపాడు.

ఎర్ర గన్నేరులా ఉన్న ఆమె పెదాల్ని తెలుపుకే

## మానవుడా! ...

మానవుడా !
దేనికి నీకీ అన్వేషణ ?
చేజారిన పెన్నిధి కోసం
కోల్పోయిన విలువల కోసం
మానవుడా !
నీవు కోరుకునే దేమిటి ?
ఆశల శిఖరాల్ని అందుకోవాలి
అగాధాల లోతుల్ని చవి చూడాలి
మానవుడా !
ఎందాకా నీ పయనం ?
ఆశయాల అంచుల్ని అంటేదాకా
అధః పాతాళానికి పడేదాకా
వెర్రివాడా ! ఎందుకీ వృథా ప్రయాస ?
అన్నీ నా కొదిలేయ్— అప్పుడేదీ నిన్ను బాధించదు
గాలిలో దీపం పెట్టి అన్నీ మన్నేవంటే
ఇక నా గొప్పేముంది ? నేను సాధించే దేముంది ?
ఓరీ అజ్ఞానీ ! ఇంతేనా నీకు తెలిసింది !
మన మిరువురం నరనారాయణుల మన్న సత్యం మరచావా ?
జ్ఞానోదయమైంది, ప్రభూ! ఈ మూఢుడికి క్షమనుందే !
కర్తృత్వం నీదే ! నేను నిమిత్త మాత్రం అంతే,

- పెదపూడి రాజ్యలక్ష్మి దేవి

ఎర్ర కనకాంబరంలా ఉన్న ఆమె లెంపల్ని వనువుకి మార్చాలన్న తాపత్రయంతో ఆవేశంగా ముందు కొచ్చాయా మల్లెలు.

కాని, ఆ మల్లెలకా అవకాశం ఇవ్వకుండానే ఎవరన్నా తమనుగమనిస్తున్నారేమో. అన్న భయంతో 'గమనిస్తే బాగుండు' అన్న స్త్రీ సహజమైన కోరికతో బెదురు బెదురుగా చూస్తూ రమ వెనక్కి తిరిగింది. మరు క్షణంలో ఉమ చేతి లోని పువ్వులు రమ జడ లోకి ఎక్కి, అతన్ని వెక్కిరింపుగా చూశాయి. ఈ ప్రయత్నంలో రమ మెడని సవరించిన ఉమ వేళ్ళ స్పర్శకు నిజంగానే గుబులు పుట్టిం దామె గుండెల్లో.

అదురుతున్న గుండెల్ని పులకరిస్తున్న తనువుని తప్పక నిగ్రహించుకుంటూన్న సమయంలో ఆమె చేతి లోని డ్రింక్ అతన్ని చేరింది.

మరో నిమిషం గడిచింది నిశ్శబ్దంగా ప్రవాహిని వాహినిలో. కాని, వెంటనే ఉన్నట్లుండి అరిచింది రమ. "ఆయ్. నాటీ. నా మాంగోస్ నువ్వు తీసు కున్నావ్."

"అబ్బ. అదీ సంగతి. ఏమిటా. చిత్తూరురసాలు. మాజీవీడు రసాలుగా మారాయి? అని బుర్రబద్దలు కొట్టుకు చస్తున్నా." కనుబొమలు ఎగరేస్తూ నవ్వాడు.

ఆ నవ్వుకు సూర్యుడి ముందు కమలంలా చంద్రుడి ముందు చంగల్వలా విచ్చుకుంది ఆమె మనసు. విచ్చుకున్న మనసు మెచ్చుకుంది మెత్తగా.

"యువర్ ఫైన్ టూ ఈజ ఫైన్" అని. మళ్ళీ చిలిపిగా చెవిలో వూదాడు.

"యస్. ఇటీజ ఫైన్ ఫర్ అవర్ సెక్స్ లైన్." అని.

"ఛీ. ఇలా అయితే నీతో మాట్లాడను" తెచ్చి పెట్టుకున్న కోపంతో అతని నెత్తిన మొట్టింది రమ.

"అబ్బ." పై బెర్తును బలంగా తాకడంతో చెయ్యి నొప్పి పుట్టి రైల్లో కొచ్చింది రమ. పక్క బర్తు ఆమె కామోసు అంటోంది "బెజవాడ వచ్చే స్తున్నట్లుందండి" అని. హడావుడిగా లేచి చీర సర్దుకుని, బాగ్ తెరిచింది ఉమ మత్తుగా, చిత్తు అయ్యేలా అలంకరించుకునేందుకు.

* * * *

మంత్రి పదవి కోసం రంకె లేసే అసమ్మతి వర్గపు నాయకుడిలా గొంతుచించుకుని, గుర్రుగానూ, గొడవ గానూ సకిలించిందో 'ఇనుప గుర్రం'. ఆ కూతకు ఉలిక్కి పడ్డాడు మిస్టర్ ఉమాశంకర్. ఉలిక్కి పడ్డ ఉమ చుట్టూ కలియ జూశాడు. ఏ ఉమన్నా, రమన్నా తన పాటుకు ఫక్కుమందేమోనని.

ప్లాట్ ఫారమ్ అంతా సీజనులో పార్లమెంటు హౌస్‌లా ఉంది. పార్లమెంటులో కంగాళీ చెయ్యడమే ధ్యేయంగా పెట్టుకున్న పార్టీ తరపు ఎంపీల్లా గొడవ గొడవగా అరుస్తున్నారు చిరు తిళ్ళు అమ్ముకునే వాళ్ళు. బడా నాయకుడ్ని అకట్టుకోవాలన్న ఆత్రుత ప్రదర్శించే చోటా నాయకుల్లాగా మునురుకుంటు న్నారు ప్లాట్ ఫారమ్ మీద జనాల్ని ముష్టివాళ్ళు. మరు నిమిషం లోనే సమాజం గురించి పట్టించు కోని కవి హృదయం లాగా సమాజాన్ని ఉద్ధరించే యత్నంలో విసిగి సన్యాసం స్వీకరించిన మేధావి లాగా ఉన్మాదం లోకి దిగి పోయాడు మిస్టర్ ఉమాశంకర్.

ప్రేమ. ఎంత గొప్పది? ఎవరో రచయితలన్నట్లు జీవితం ఒక పందెం అయితే, ప్రేమ ఒక పరుగు.

జీవితం ఒక స్వర్గమయితే, ప్రేమ ఒక సుఖం.

జీవితం ఒక మార్గమయితే, ప్రేమ ఒక మలుపు.

ఆ పందెంలో ఫస్టు రావాలన్నా,

ఆ స్వర్గంలో రెస్టు కావాలన్నా,

ఆ మార్గంలో మజిలీ చెయ్యాలన్నా, దానికి కావాలి ఎంతో అదృష్టం. అది పూర్వ జన్మ సుకృతం.

నిజంగా అది దేముడు ఏ కొద్ది మందికో అందించే కల్పవృక్షం. కామధేనువు. అమృతభాండం వగైరా లన్నీను. తాను ఆ కొందరిలో ఒకడు. ఉమాపతి మనసు ఆనంద తరంగాల్లో తేలియాడు తోంది. అతని చెవుల్లో దేవదుందుభులు మోగు తున్నాయి. గంధర్వ గానం వినిపిస్తోంది. ప్రేమ భావం ముంచెత్తు తోంది అతని మనసును.

ప్రేమ. . . ప్రేమ... రమ. రమ. ప్రేమ. అమరప్రేమ. మురిసి పోతున్నాడు ఉమ.

రైలు వస్తున్నట్లు అనౌన్సుమెంట్ అతని హృదయంలో. నటరాజ నాట్యం.

రైలు రాబోతున్నట్లు గంట అతని హృదయంలో ప్రేమ గంటలు.

రైలు వచ్చేస్తున్నట్లు ఇంజి కూత. అతని చెవులకు అర్ధ నారీశ్వరుడి శంఖారావం.

మరి కొన్ని యుగాలకు ధూమ శకటం ధుమ ధుమ లాడుతూ వచ్చి ఆగే ప్రయత్నంలో పడింది.

పరుగు పరుగు—ప్రేమ పరుగు—పాలతరుగు. వెన్నెల కడుగు. ఉమాపతి పరుగు—పెట్టె మంచి పెట్టెకు. ముందు మంచి వెనకకు. వెనక మంచి ముందుకు.

ఇంతలో ఒక అరుపు 'ఉమా' అని.

ఆ తరవాతే ఒక మెరుపు 'రమ' అని.

గుమ్మం లోంచి గెంత బోతూం దా 'అర్క'. వడిగా వేగంగా, ఆశగా ఆత్రంగా పరిగెట్టాడు ఆమె వైపు అయస్కాంతం వైపు ఇనుప రజనులా.

చటాలున వదిలి దామె రైలు కవిక్కాని.

చటుక్కున స్తంభించి పోయింది చుట్టూ ఉన్న ప్రజా జీవితం.

ఒక్క క్షణం అందరి గుండెలకా లయలు తప్పాయి.

కాని మరు క్షణం ఆమె నడుం చుట్టూ చేతులు వేసి పొదివి పట్టుకుని, ఆ ఏడు మల్లెల ఎత్తున రాకుమారిని అపురూపంగా దించుకున్నాడు 'మిస్టర్ ఉమాశంకర్.'

"ఏమిటా మిడిసిపాటు?" ఉడుక్కున్నారు బండా వారి ఆటన్నా, భానుమతి పాటన్నా పడి చచ్చే వాళ్ళు.

"మన కలాంటి అదృష్టం ఎప్పుడో?" లోలోపలే వాపోయారు అమితాబ్ నాటకు, కమల హాసన్ ఆటకు, బ్రతోదిస్స శంకా పాటకు పూగిపోయే వాళ్ళు.

"ఏరీ ఎరితెగించి పోతున్నారీ కుర్ర కాలం వాళ్ళు" ఈర్ష్య పడ్డారు రిటైర్‌మెంట్ వయసును పొడిగింత ఉద్యవాళ్ళు.

"ఆ ఏయు ఎలాంటిదీ. పగారి. అసలు సేమంతకీ."

# మంచి పుస్తకాలు

1. జీవితరహస్యాలు:- దివ్యకామసూత్రాలు. రూ. 5
2. యువతి:- దాంపత్యరహస్యాలు. రూ. 5
3. సంతానము:- గర్భనిరోధ మార్గాలు. రూ. 5
4. చేతిపనులు:- సంపాదన మార్గాలు. రూ. 5
5. అద్భుత హాస్యకథలు:- నవ్వటానికి. రూ. 5
6. రసికప్రియకథలు:- శృంగార హాస్యం. రూ. 5
7. మా స్వప్నఫలితాలు:- స్వప్నాల డిక్షనరీ. రూ. 5
8. మానసికశక్తులు:- అన్ని అన్నివివరాలతో. రూ. 5
9. మంత్రశక్తి:- వివిధ సాధన రహస్యాలు. రూ. 5
10. ఐదు వైద్యవిధానాలు:- అన్నిరోగాలకు వివిధ మందులు. రూ. 16
11. ఆహారవైద్యము:- ప్రకృతి ఆహారమార్గాలు. రూ. 10
12. మూలికావైద్యము:- అందరికి తెలిసిన మొక్కలతో. రూ. 10
13. దైవదర్శిని:- బాధల విముక్తికి దైవరహస్యాలు. రూ. 10
14. వ్యవహారదర్శిని:- నిత్యవ్యవహార విధానబోధిని. రూ. 10

రూ. 20. ఆపై విలువ ఆర్డరుకు వి.పి.పోష్టుఖర్చు ఉచితం. అంతకన్నా తక్కువ ఆర్డరుకు పోష్టేజి రూ. 4 అదనం.

దేశసేవ ప్రచురణాలు

5/3 ఆర్.టి. పంజాగుట్టకాలని, హైదరాబాదు-4



## ఏజంట్లు కావలెను

ప్రజాభిమానం పొందిన బ్రాండు ట్రాన్సిస్టర్లను అమ్ముటకు చురుకైన మరియు తెలివితేటలుగల యువకులు కావలెను. దిగువ అడ్రసుకు వ్రాయండి.

**ECHO RADIO & TRANSISTOR CO. (AV)**
**Post Box No. 9447,**
**Delhi-110051**



## డా. పి.వి.కె. రావ్, B.A.



సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్ - వైద్యాచార్య)

వివాహము వాయిదా వేయ నవసరము లేదు. దురభ్యాసముల వలన కలిగిన నరముల బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ... ...

## రావూస్ క్లినిక్,

టి.బి.రోడ్, తెనాలి. ఫోన్: 700.



ఉచితం ఉచితం ఉచితం

## తెల్లమచ్చలు

మా ఆయుర్వేద చికిత్స మచ్చలను తొలగిస్తుంది. మా ఔషధాలను క్రమం తప్పవాడటంతో, చాల కొద్దికాలంలోనే మచ్చల రంగు మారింది. మీరు కూడ మా చికిత్సను తప్పక పరీక్షించాలి. ఒక బుడ్డి మందు ఉచితంగా ఇవ్వబడుతుంది. వెంటనే వ్రాయండి.

**Gautam Chikitsalaya (SDP)**
**P.O. Katrisarai (Gaya)**


ముక్కు పొడుం పీల్చడానికి ఆగిన తాతగార్ని— "చాల్లేండి. వీరా గొప్పలు. అదిగో ద్వారక. అని జనాన్ని చూసి బెదిరి పోయిన వీరా గొప్పతనం ఎవరికి తెలీదు?" మనసులోనే విసుక్కున్నారు పైకి లేవగా విసుక్కుంటున్న బామ్మగారు.

మిస్టర్ ఉమ అండ్ మిస్ రమ జంటగా గర్వంగా, గొప్పగా, గువ్వ పిట్టల్లా, నవ్వుకున్నారు, చుట్టూ జనాల ఈసుల పూసులకు.

"హాయ్. ఉమా! బాగున్నావా?"

"ఏం హాయ్? విరహంతో నీగి పోతూంటే" అంటూనే ఆమె చెయ్యి పట్టుకుని ఎటువైపో లాక్కు పోతున్నాడు ఉమ.

అలా గట్టిగా, హాయిగా, చొరవగా లాక్కు పోతున్న అతని ధైర్యానికి 'ఫూ' ముసిముసిపోతూంది రమ.

జనం పలచగా ఉన్న చక్కని అగి వెనక్కి చూశాడు ఉమ. ఎంత అందం? పలచగా, పచ్చగా, అందంగా సింపుల్‌గా! తలకు అప్పుడుగా స్వంతంగా అతని మేను పులకరించింది. ఆ పలచని అందాన్ని, తన పెదవులతో తాకెయ్యాలనిపిస్తోంది. ప్లాట్‌ఫామ్ జనం, -అన్నీ మరిచిపోతున్నాడు.

"ఎక్కడికి డియర్? ఇలా తీసుకుపోతున్నావ్?" ఆనందంలో పొంగిపోతున్న రమ, లేత పెదవుల కోసంలో కానీ రమ్యంగా విసుక్కుంది.

"అలా... కొండల్ని దాటి, కోనల్ని దాటి, మేఘాల్ని దాటి, మేరుపర్వతాల్ని దాటి— నువ్వూ నేను ప్రేమికులు విహరించే ఏకాంతంలోకి డార్లింగ్!" ... ఉమ ఉన్మాదంలోకి పడిపోతున్నాడు.

"ఫూ! కైత్యం ప్రకోపించింది రాజాగారికి! కవిత్వం కట్టలు తెంచుకుంటోంది." పకాలున నవ్వింది రమ.

ఒక మిలియన్ జలతరంగిణులు రమ్యంగా మోగిన ట్లనిపించిందతనికి.

"—! కవిత్వం ఏం ఖర్మ?! చతుష్షష్టి కళలూ కంగారుగా పెళ్ళికి మన ప్రేమ సామ్రాజ్యం చుట్టూ ప్రహరీ కాయవా ప్రేమైక రాణీ!" ఇహలోకం లోకి వచ్చినా — ఇంగువ చుట్టిన గుడ్డలాగా, తమకంతో డైలాగు విసిరాడు.

"అలా అలా వెన్నెలలు మన ప్రేమ సింహాసనాన్ని కుంచేస్తున్నాయి ప్రియతమా!" నాటకం చక్కగా పలికి, "దాన్ని బాబా! చుట్టూ పోను చేస్తున్నారు చుట్టూ జనాలు!?" ముద్దుగా విసుక్కుంది రమ.

"ఎందుకు? మన పెళ్ళి చేయడానికా?!" బొద్దుగా అడిగాడు.

"ఉత్త బ్యాచిలర్. స్టేజ్ టిక్కెట్లు కొనడానికి."

హాయిగా నవ్వుకున్నారు ఇద్దరూ!

"డియర్! ఇది చూడు" జేబులోంచి ఒక పాకెట్ తీశాడు ఉమ. పాకెట్ తెరిచింది రమ. పాకెట్‌లో రంగు రంగుల గాజులు — ఎరుపు, పసుపు, నీలం, తెలుపు, ఆకు పచ్చ... వగైరా రంగు రంగుల 'గాజుల' సెట్!

ఆ గాజుల్ని చూడంగానే రమ రంగు రంగుల కలల్లోకి వెళ్ళిపోయింది!... రమ రోజుకో రకం ముడివేసుకుని, ఆ ముడివేసుకున్న రోజుకో రకం 'రంగుల' పెట్టుకుని, ఆ రంగుకు మ్యాచ్ అయ్యే చీర కట్టుకుని, మ్యాచ్ అయ్యే బ్లవుజు, హ్యాండ్ బ్యాగు, బొట్టూ, 'ముత్యాల' దండ, చెప్పులూ వేసుకుని — రంగుల హరివిల్లులా తయారై ఉమతోబాటు షాపింగ్‌కో, సినిమాకో, స్కేట్ సింగ్‌కో వెళ్ళిపోతోంది. మధ్యలో ఆడవాళ్ళంతా గుంపులుగా వచ్చేసి 'ఈ చీర ఏం చీరండీ? అని ఒకామె, 'ఈ రకం సెట్ ఎక్కడిదండీ?' అని మరొకామె. నా వయసు పదహారు, నా రంగు తెలుపు. నా కీ డ్రెస్ ఎలా వుంది నచ్చుతుందా అక్కయ్యగారూ!' అనిఅడిగేవారు ఇలా ఎందరో అనుమానాలు అడిగి అడుగుతున్నారు. స్కూటర్ల వాళ్ళు, సిగరెట్ల వాళ్ళు... ఫిల్మ్ చూసిపోయినా, ఎగాదిగా చూసేవాళ్ళు ఫోటోలు తీసేసి, 'మేడ్ ఫర్ ఈచ్ అదర్' అని ఇంగ్లీషులోనూ, 'ఒకరి కొరకు సృష్టి' అని లోపలా తెలుగులోనూ అచ్చొత్తిస్తున్నారు ...

"రమా! రమా!" ... మొహం చేతిలో పెట్టి మెత్తగా గిల్లుతున్నాడు రమను ఇహలోకంలోకి తేవడానికి.

"ఏ! గిల్లడం ఏమిటీ? మరీని అలవాటు? చక్కగా పెదాలతో మెత్తగా అలవోకగా, చెంపల్ని తాకాలి కానీ!—' విసుక్కుంది అమె మనసు. విసుక్కున్నమనసు నిలదీసిందతన్ని—"అబ్బాయిగారికి ఆ గాజుల తలకట్టుపైకి పోతుందేం మనసు?" అని.

"ఫూ! ఈ పడుగాటి మెడమీద ముద్దు పెట్టుకుంటూంటే అర్థం పడే ఆ పడుపాటి జడను అందంగా అద్దు తీసేద్దాం." అన్నట్టు పటపటా పేల్చేశాడు ప్రెసెస్ డైలాగుని.

"ఛీ! ఫో!" సిగ్గుపడిపోయింది పాపం రమ!

"అయ్యో బాబోయ్. అలా సిగ్గు పడిపోకు. స్వయంగా కనీసం తొలిపొద్దు దాకా" అన్నాడు తన మెస్మరైజ్ వాయిస్‌కు తానే బోళా ర్ణర్పించుకుంటూ. జేబులోంచి సిగరెట్ తీసి పెదాల కందించాడు.

అతని చేతిలోని లైటర్ లాక్కొని సిగరెట్టు అంటిస్తూనే "ఎందుకు బాబా! ఈ పాడు సిగరెట్టు? తాగి తాగి చిక్కి పోతున్నావ్" మెత్తగా మందలించింది రమ.

సుందర్భంగా పిల్చిన ఆ ప్రేమ పొగను రింగులు రింగులుగా వదిలి "ఈ పెదాలమీదకు నాలో పదునెక్కిన వర్కింగ్ క్లాస్ అందించు డియర్. అలాగే చూసేస్తా" — అంటూ. ఆ సిగరెట్టు పెట్టుకున్న వేళ్ళతోనే అమె పెదాలపై చప్పగా మీటాడు. ఆ స్పర్శకు అమెశరీరంలో కొన్ని వేల తీయని రాగాల్ని సరాగాల్ని ఆలాపించాయి.

"ఈ వేషాల కేం తక్కువ లేదు వుళ్ళీ" చిరు కోపంతో విసుక్కుని, "అది కాదు ఉమా, చూడు ఎంతగా చిక్కి పోయావో? ఈ సిగరెట్లు మానేయ్. చక్కగా ఆరోగ్యంగా ఉంటావు."

"నో డియర్. మనం ఈ మధ్య రెండు కిలోలు పెరిగాం. కావాలంటే ఈ వెయిట్ కార్డు చూడు."

"ఇది ఏం స్టాండర్డు కాదు. ఉత్త కమర్షియల్స్" వాదనకు దిగిందా అతివ.

"అబ్బా, అది సరే కాని. ఈ కార్డుపై కాప్షన్ చదువు"

రమ చదివింది "మీ బావ సత్యభామ కాకుండా ఉండాలంటే వినియోగించండి ఓ కార్డు".

"వాట్ ఇట్ మీన్స్?" మీనా ల్లాంటి కళ్ళెత్తి ప్రశ్నించింది.

"కార్డు తిప్పి చూడు" సీరియస్‌గా చెప్పాడు ఉమ.

"ఉ. ఏముంది? ఏ వెయిట్ తప్పు?" ఆశ్చర్యంగా ప్రశ్నించింది రమ.

ఫకాలున నవ్వాడు ఉమ. "ఉత్త ట్యాబ్లెట్. కర్త బరువు తెలియక పోబట్టే కదా శ్రీకృష్ణ తులాభారం రసాభాసయింది."

"ఛీ. ఏం బుర్రలు బాబూ. ఎప్పుడూ అదే ధ్యాస. ఇదీ ఎవడో నీ బోటి వాడే తయారు చేశాడు." ఎంత కృతకంగా విసుక్కున్నా ఆమె పెదాలు గుండెల్లోని ఆనందాన్ని పూర్తిగా దాచలేక విఫలమై పోతున్నాయి.

"సరే. నచ్చకపోతే ఇటిచ్చేయ్" కళ్ళతోనే సరసా లాడాడు.

పలకలేదు రమ.

రెట్టించాడు ఉమ.

"ఫో. అది కావలసింది మాకు అనేగా ఆ కాప్షన్ అర్థం" దాచేసింది రమ.

కార్డు కోసం వెతికే మిషతో రమ చేతులు తాకాడు. హాండ్ బాగ్ తీసే మిషతో ఆమె భుజాలు తాకాడు. దొరక లేదా కార్డు.

"కొంప తీసి యు. జి. కి పంపించావా" అన్నాడు అనుమానంగా ఆమె సైట వెనక్కి చూస్తూ.

'బాబుగారూ అడ్డం లేగండి. అడ్డం లేగండి.' ప్లాటు ఫారమ్ చిమ్మే మనిషి అరుపుతో బాటు ఆమె చీపురుకూడా తన కాళ్ళ మీద 'కవాతూ' చేస్తూండటంతో స్టేషను లోకి వచ్చేశాడు మిస్టర్ ఉమాశంకర్. అలా అతని వూహాల వాహినికి ఆనకట్ట పడింది పాపం.

• • •

రైలు వచ్చింది యథాప్రకారం.

రైలు దిగింది 'రమ' రమ్యమైన వూహాలతో.

ఎదురేగాడు 'ఉమ' ఉమారైన వూహాలతో.

"రమా! బాగున్నావా?"

"ఉ. నువ్వు?"

ఇంతలో దిగాడో శాస్త్రి. "హల్లో శంకర్! ఏమిటిలా వచ్చారు? ఏ వూరు ప్రయాణం? ఒడీటింగ్‌కా? పెళ్ళి చూపులకా?" దడదడా నవ్వు తున్నాడు.

పొడాపుడిగా వాగేస్తున్నాడు.

రమ ఒళ్ళు మండిపోతూంది.

ఉమ మనసు ఉడికి పోతూంది.

శాస్త్రి వదిలాడు.

ప్రేమపథంలో ఒక పెద్ద పామును దాటినట్లని పించిం దా జంటకు.

"రమా! ఏమన్నా మాట్లాడు" రమ కళ్ళల్లోకి సాధ్యమైనంత ప్రేమతో సూటిగా చూస్తూనే అడిగాడు.

"ఏం మాట్లాడను?" తానూ సాధ్యమైనంత చూపుల ప్రేమ కురిపిస్తూ అడిగింది.

"ఎనీథింగ్ ప్లీజ్ ఎనీ స్వీట్ నథింగ్స్ ఆర్ ఎమ్ స్వీట్ నాన్‌సెన్స్" గొణిగాడు ఉమ.

"ఏమున్నాయి?" ఏదో మాటాడాలనే ఉంది. కాని మాటలు రావటం లేదు.

"అబ్బ! అంతా జనం. . .ప్రక్కకుపోదాంపద" తన చెయ్యి అందించాడు మోహనాటంగా. చెయ్యి అంది పుచ్చుకోబోయింది మోహమాటంగా. కాని, ఈ మోహమాటాల చేతుల మధ్య, మోహమాటం ఎరుగని జనాలు దూరారు.

తీరని కోరికతో, నిరాశగా ఒక ప్రక్కకి కదిలిందా జంట. అలా ఒక జనంలేని వైపుకు నడిచారు. 'అమ్మయ్య' అనుకున్నాయి ఇద్దరి మనసులు.

రమ చుట్టూ కలయజూస్తూంది—ప్రేంకుల కుర్రాడు, పూలపిల్లడూ కనిపించటంలేదు.

"ప్చ్. ప్రేమ, ప్రేమ అంటారేగాని, ఎంత చదివినా ఈ ఆడపిల్లలు, అమ్మమ్మలే" రమ దిక్కులు చూడడానికి కారణంగా 'భయాన్ని' ఆపాదించుకొని నిట్టూర్చాడు ఉమ. రమ భయాన్ని మర్చిపోగలగటానికి ఏం చెయ్యాలి! అనుకునేటంతలో గుర్తొచ్చింది జేబులో పాకెట్—వెంటనే తీసిచ్చాడు.

పూల పొట్లామేమోనని ఆత్రంగా అందుకుని, స్పర్శతోనే కాదని తెలుసుకుని, హతాశురాలై నిరాశగా, నిస్త్రాణగా బాగ్‌లో పడేసుకుంది రమ.

తీసి చూస్తుందనుకున్న ఉమ వంతయింది ఈసారి హతాశుడై నిరాశపడటం!

ఇంతలో వారిద్దరిపైన చల్లటి నీటి ధార వచ్చి పడింది. ఉలిక్కిపడి, వెనక్కి జరిగిన వారిని సాత్వరిస్తూ, ఆ నీటి ధారతోనే వెనకపడ్డాడో రైల్వే ఉద్యోగి—"అడ్డం లేగండి బాబూ! లేగండి! ప్లాటుఫారం కడుగుతున్నాం" అంటూ. అలా, వారిని తరిమితరిమి జనంలోకి నెట్టాడా క్రూరుడు.

ఇంతలో, "ఉమా! పచ్చ జండా చూపిస్తున్నారు చూడు" కంగారు పడింది రమ.

"చూస్తున్నా"—

"అబ్బ! ఏంటా చూపు?" జారిన లెమన్ ఎల్లో పైకి ప్రాకింది.

"రమా! పచ్చజండా ఏమంటూందో తెల్సా?"

"ఏమంటోంది?" కంగారెక్కువ వవుతూంది రమలో.

"ప్రస్తుతానికి ఆకుపచ్చ. ఆ తర్వాత. . ." అనన్యసామాన్యంగా స్పీడ్ అవుతున్నాయి అతని వాలికకు మాటలు.

"తర్వాత"—రెట్టించింది ఆడమనసు.

"తర్వాత. . ." ప్రాంప్టింగ్ అందని నటుడిలా తడుముకుని, చివరకు సొంత డైలాగు విసిరాడు "నీ పచ్చ" అని.

"నా పచ్చా! ?"—పరీక్షలో అర్థంకాని 'బిట్' అందుకున్న విద్యార్థిలా కంగారు పడుతూంది రమ.

"పూ! పసుపుపచ్చ!"—అతనికి అతను చూసిన తెలుగు సినిమాల అనుభవం అక్కరకొచ్చింది.

"ఛీ!ఫో!"—సిగ్గుపడాలో అక్కర్లేదో అర్థం కాకపోయినా, పడితే పోన్లే అని 'సిగ్గుల మొగ్గ' అయింది రమ. ఆ వెంటనే తుర్రుమని రైల్లోకి గెంతింది.

మరుక్షణం—రైలు అరిచింది—క్రూరంగా, కర్కశంగా. అరచిన రైలు కదిలింది—రాక్షసంగా.

సీతను ఎత్తుకు పోతున్న రావణుడిలా.

ద్రౌపదిని ఈడ్చుకుపోతున్న దుశ్శాసనుడిలా.

దేవకిని లాక్కుపోతున్న కంసుడిలా.

—కదిలే రైల్లోంచి దూకేద్దామనిపించింది రమ కు.

—కదిలే రైలును కాలుపట్టుకు లాగి ఒక్క గుద్దుతో నుగ్గు నుగ్గు చేసి రమ ను దింపుకోవాలని పించింది ఉమ కు.

'ఈ దేశంలో ఏ ఒక్కరి అవసరాలూ తీరే అవకాశం ఇవ్వకూడదు. వాళ్ళ అవసరాలు తీరితే మన ప్రయోజకత్వం ఏమిటి?'—అన్న ఢిల్లీవాళ్ళ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ, మరీ వెళ్ళిపోయిం దా ఢిల్లీ బండి.

వాస్తవంకన్నా, వూహాకే హాయి అన్న అను భవంలో వూహాలవాహినిలోకి ఒరిగిపోయిం దా 'మిస్టర్ ఉమ అండ్ మిస్ రమ' ల ప్రేమజంట!. .

*

